# ది డైరెక్టర్

— రవి : రఫీ



**కా**లం ఒక రంగస్థలం. మనుష్యులు నటీనటులు. పాత్రలు వస్తూ వుంటాయి. వెళుతూ వుంటాయి. కానీ కొన్ని పాత్రలు వెళ్ళిపోయాక. కూడా వాటి జ్ఞాపకాలు శాశ్వతంగా నిలిచిపోతాయి. అటువంటి పాత్ర పేరు చిత్తరంజన్.

* * *

ఆనందిని. కనురెప్ప కూడా కదలనీయని అందం కాదు ఆమెది. కథలలోనో,. నవలలోనో వర్ణించేంత వయ్యారి అస్సలు కాదు. ఇరవై రెండేళ్ళ ఆడపిల్ల. కానీ కళ్ళతో కాకుండా, ఆమె హృదయంలోకి చూస్తే మాత్రం ఒక్క క్షణం కనురెప్ప ఆడదు. గుండె కొట్టుకోవటం ఆగిపోవటం మానదు.

సృజనాత్మకత ఆమె చిరునామా. అద్భుతంగా మాటలు పేర్చగలగటం ఆమె నైపుణ్యత. దటీజ్... ఆనందిని.

ఆఫీసులోకి ఎంటర్ కాగానే, అతను ఎదురొచ్చి అడిగేడు "ఎవరు కావాలి" అని.

"నా పేరు ఆనందిని. అడయార్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో డైరెక్టరు కోర్సు కంప్లీట్ చేశాను".

అతడు కనుబొమ్మలు చిట్లించాడు. 'అయితే ఏంటన్నట్టు?"

"డైరెక్టర్ గారంటే నాకు చాలా ఇష్టం. వీలైతే సార్‌ని ఒకసారి కలుస్తాను. ఆయన దగ్గర అసిస్టెంటుగా జాయిన్ కావాలని వుంది.... ప్లీజ్..." ఆనందిని గొంతు చాలా ప్లీజ్‌గా వుంది.

అతడు పైకి విన్పించేటట్టుగా, ఒక నిట్టూర్పు విడిచాడు. తరువాత, ఆనందిని వైపు తిరిగి, కుర్చీ చూపిస్తూ, "కూర్చోండి" అన్నాడు.

గ్లాసుతో నీళ్ళిచ్చాడు.

"నో థ్యాంక్స్" అంది.

అతను ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"నా పేరు చరణ్. బాస్‌కు అసిస్టెంట్‌ని. చాలా గర్వపడుతుంటాను బాస్ దగ్గర వర్క్ చేయటానికి. రియల్లీ హి ఈజ్ జీనియస్'. 'మా బాస్‌లా ఎవ్వరూ సినిమా తీయలేరు' అని కొంచెం నవ్వి "నేను తప్ప" అన్నాడు.

ఆనందిని కుర్చీలో అసహనంగా కదిలింది.

చరణ్ మాటలు ఆపాడు.

"మీరు బాస్‌ని కలవాలి... త్వరగా అవునా..." అన్నాడు.

"నేను చెన్నయ్ నుంచి వచ్చాను" అంది ఆనందిని.



ఒక్క క్షణం నిశ్శబ్దం.

ఆ నిశ్శబ్దంలో ఒక విస్ఫోటనం.

"బాస్ లేరు. ఎక్కడికో దూరంగా వెళ్ళిపోయారు..."

చరణ్ గొంతు మంద్రంగా వుంది.

కళ్ళలో నుంచి మాత్రం నీళ్ళు కారిపోతున్నాయ్.

ఇక్కడ చరణ్‌కు తెలియని ఒక విషయం వుంది. చరణ్ తన బాస్‌ని ఎంతగా అభిమానిస్తున్నాడో, దానికి వంద రెట్లు ఆనందిని అభిమానిస్తుందని.

ఆనందిని గ్లాసు నీళ్ళు గటగటా తాగేసింది. తలెత్తి గోడమీద వున్న పోస్టర్ వైపు చూసింది.

అది రిలీజయిన ప్రతి కేంద్రంలోనూ శతదినోత్సవం జరుపుకున్న ప్రేమకథా చిత్రం 'పుష్పం' వాల్ పోస్టర్. దాని క్రింద... రాసి వుంది.

కథ, మాటలు, దర్శకత్వం... చిత్తరంజన్.

చిత్తరంజన్... కెమెరాతో, కదిలే కాలాన్ని, కనిపించని ప్రజల హృదయాల్ని శాసించిన దర్శకుడు.

ఎక్కడికో... వెళ్ళిపోయాడు దూరంగా...

ఎందుకు?!

* * *

నది, ఆడది రెండూ గొప్పవే.

నది సముద్రంలో కలుస్తుంది. తన అస్తిత్వాన్ని కోల్పోతుంది. ఆడది మగాడితో మమేకమవుతుంది. తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ మరో ప్రాణానికి జన్మనిస్తుంది. కానీ, కథలో అమ్మ గతం తెలీదు. ప్రేగు తెంచుకుని పుట్టిన బిడ్డను మాత్రం రోడ్డుప్రక్క కాల్వలో పారేసిపోయింది.

ఆ తల్లి కూడా గొప్పదే.

ఆ పసివాడి అరచేతిలోని, ఆయుష్య రేఖ బలమో ఏమో వాడు ఒక ముష్టివాడి చేతిలో పడ్డాడు. జీవనచక్రంలో ఎన్ని కష్టాలు, ఎన్ని దుఃఖాలు వుంటాయో అన్నీ అనుభవించాడు. బాధపడితే అందరూ, అమ్మా అంటారు, ఏడుస్తారు. దిగులు పడతారు. జీవితం గురించి ఆలోచిస్తారు. ఇవన్నీ వాడి జీవితంలో లేవు. ఆ నల్లని కళ్ళలో ఒక ఆకాశం వుంది. నల్లని ఆకాశం. మేఘాలు దాచుకున్న ఆకాశం. వాడికి తెలిసింది మూడే మూడు విషయాలు. పగలు వెలుగుంటుంది, ఆకలుంటుంది. రాత్రి చీకటి అడుక్కోవాలి. ఏమరుపాటుగా వుండేవాళ్ళ బ్యాగులు, తీసుకుని పారిపోవాలి. మూడోది పరిశీలన.

ప్రతి విషయాన్ని, ప్రతి వ్యక్తినీ పరిశీలించేవాడు. మనుష్యుల ప్రవర్తన ఎలా వుంటుందో, సిగ్మండ్ ఫ్రాయిడ్ కంటే ఎక్కువగా విశ్లేషిస్తాడేమో.

కుష్టు బిచ్చగాడు, చెయ్యిలేని రంగమ్మ ఒకరిమీద పడి ఒకరు దొర్లుతుంటే, వాడి కళ్ళు చూస్తూ వుండేవి నిర్లిప్తంగా.

పార్కుల్లో ప్రేమలు, పొదల్లో ఐదు నిముషాల శోభనాలు, పూసే పూలు, కుళ్ళు కాల్వలు, పిచ్చివాళ్ళు, మంచివాళ్ళు, దేవుళ్ళు....

అందరినీ, అన్నింటినీ చాలా దగ్గరగా పరిశీలించేవాడు.

దేవుడు ఉన్నాడో లేడో తెలీదు.

కానీ, ఎన్ని శాపాల ఫలితమో, అన్ని కష్టాలను ఆ పిల్లవాడికి ఇచ్చినా,ఒక వరం మాత్రం ఇచ్చాడు.


అదే దృశ్యం...

జీవన చిత్రాన్ని అద్భుతమైన దృశ్యంగా మలవగలగటం.

ఇన్ని కష్టాలను, బాధలను చూశాడు, అనుభవించాడు కాబట్టే, ప్రపంచంలోని ప్రతి దర్శకుడు అదిరిపోయేలా 'నేను వెళ్ళిపోతున్నాను' అనే సినిమా తీశాడు. అనాథ బాలలమీద, బాలలతోనే తీసిన చిత్రం. యూనివర్సల్ స్టూడియో వాళ్ళు ఈ సినిమా ప్రివ్యూ చేసి,

## కోవై సరళకూ 'టీజింగ్'!

కామెడీ నటి కోవై సరళకు కూడా ఈవ్ టీజింగ్ తప్పడం లేదు. అంటే, సాధారణ మహిళల మాదిరిగా ఆమెను రోడ్ సైడ్ రోమియోలు టీజ్ చేస్తున్నారని కాదు. కానీ ఒక ప్రముఖ 'కామెడీ నటుడు' ఆమెను నిత్యం ప్రేమ అంటూ వేధిస్తున్నాడని తెలిసింది. సదరు కామెడీ నటుడిపై ఇటీవల మరో కామెడీ నటుడు పోలీసు కేసు కూడా పెట్టాడు. ఈ కామెడీ నటుల వ్యవహారం సీరియస్‌గా మారడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.





యితడ్ని ప్రత్యేకంగా అభినందించారట.

కేవలం పది కమర్షియల్ సినిమాలతోనే, అగ్రదర్శకుడిగా మారిన అతడు, ఈ సినిమాలో సత్యజిత్‌రే, ఆదూర్ గోపాలకృష్ణన్ లాంటి విలక్షణ దర్శకుల జాబితాలోకి చేరిపోయాడు. ఆ ఒకే ఒక చిత్రం నేషనల్, ఇంటర్నేషనల్ అవార్డుల పంటను పండించింది. ఆ సినిమా మీద రివ్యూ రాయని పత్రిక లేదు. ఆ దర్శకుడ్ని పొగడని విమర్శకుడూ లేడు.

కానీ, అనూహ్యంగా బాక్సాఫీసు దగ్గర, ఆ సినిమా ఫెయిలయింది. ఓపెనింగ్స్ లేవు. బాక్సులు కొన్న బయ్యర్లు రోడ్డున పడ్డారు. ఆ సినిమాకి వచ్చిన అవార్డులు, ప్రజలను సినిమాహాళ్లకి తెప్పించలేకపోయాయి. మంచి సినిమాకి ప్రజల స్పందన ఇదా అని సినీ విమర్శకులు బిత్తరపోయారు.

* * *

ఎన్నో అద్భుతమైన దృశ్యాలను, తెరకెక్కించిన ఆ దర్శకుడు కళ్ళముందున్న, ఆ దృశ్యాన్ని చూస్తున్నాడు. అక్కడ, ఒకే ఆవరణలో రెండు థియేటర్లు వున్నాయి. ఒకదానికి జనం రద్దీగా వుండి టిక్కెట్ల కోసం కొట్టుకుంటున్నారు. అది మళయాళ శృంగారచిత్రం. రెండో థియేటర్‌లో బుకింగ్ కౌంటర్స్ మనుషులు లేక వెలవెలబోతున్నాయి. ఈగలు కూడా లేవు. ఆ థియేటర్‌లో సినిమా "నేను వెళ్ళిపోతున్నాను".

కూటికోసం కోటి కష్టాలు అనుభవించిన ఆ కళ్ళు ఎప్పుడూ ఏడ్వలేదు. దర్శకుడిగా కోట్లాది రూపాయలు సంపాదిస్తూ కూడా ఎప్పుడూ ఆ కళ్ళు స్థితప్రజ్ఞంగా వుండేవి.

ఇప్పుడు... ఒక్కసారి, సముద్రం గుండె పగిలినట్టు, మబ్బు గుండెల్లో బాంబు పేలినట్టు ఆ కళ్ళు ఏడుస్తున్నాయి. ద గ్రేట్ డైరెక్టర్ చిత్తరంజన్... ఏడుస్తున్నాడు.

ఏడుస్తూ అన్నాడు "నేను వెళ్ళిపోతున్నాను"

* * *

ఏడాది గడిచిపోయింది. సినిమా ప్రపంచంలో కూడా ఎన్నో మార్పులు వచ్చాయి.

ఇప్పుడు చరణ్ గ్రేట్ డైరెక్టర్ అయిపోయాడు. చిత్తరంజన్ నిర్మాతలంతా చరణ్‌మీదే దృష్టి నిలిపారు. చిత్తరంజన్ దగ్గర వర్క్ చేసిన కో-డైరెక్టర్స్, అసోసియేట్ డైరెక్టర్స్‌కంతా సినిమా ఛాన్సులొచ్చేశాయి. ప్రతి కొత్త దర్శకుడు, నేను 'చిత్తరంజన్ స్కూల్' అని గర్వంగా ఇంటర్వ్యూలో చెప్పుకుంటున్నారు.

లేటెస్ట్‌గా, చరణ్ మళయాళ శృంగార నటిని పెట్టి తీసిన లిప్‌స్టిక్ అనే సినిమా విడుదలైన 105 కేంద్రాలలో హిట్‌టాక్ తెచ్చేసింది. 'దిస్ క్రెడిట్ గోస్ టు చిత్తరంజన్ బాస్ ఓన్లీ' అని అరుస్తున్నాడు టీ.వి.లో చరణ్.

చిత్తరంజన్ ఎటు వెళ్ళాడో ఎవరూ పట్టించుకోలేదు. ఆయన పేరును మాత్రం ఉపయోగించుకుంటున్నారు.

కానీ ... వుంటారు, ఎవరో ఒకరు. వారు వెంటాడి, విషయం తెలుసుకుంటారు. ఈ కథలో ఆ ఒకరు ఆనందిని.

నానా తంటాలు పడి సంవత్సరం తరువాత, చిత్తరంజన్ ఎక్కడున్నాడో కనిపెట్టగలిగింది.

ఒక సినిమా ఫ్లాప్ అయితే, ఎందుకు ఇండస్ట్రీ నుంచి వెళ్ళిపోవాల్సి వచ్చిందో కనుక్కోవాలి. ఆమె మనసు పరిపరి విధాలా ఆలోచిస్తోంది.

* * *


పెన్నానదీ తీరం... గలగలా పారే నీళ్ళు... తీరం వెంబడి పచ్చని చెట్లు.... ఒకవైపు జొన్నవాడ కామాక్షి తాయి గుడి. కంటికి కనిపిస్తూ నరసింహస్వామి కొండ. పక్షుల కిలకిలరావాలు.

## మిస్టర్ రైట్

శిల్పాశెట్టి ఇప్పటికీ ఒంటరిగానే ఉన్నా, ప్రస్తుతానికి పెళ్ళి చేసుకోవడానికి ఎలాంటి తొందర లేదు అంటోంది. అదేంటి వయసు ముదిరిపోవడం లేదా అని అడిగితే విరుచుకుపడింది. నాకు ఇంకా బోలెడు ఫ్యూచర్ ఉంది. నన్ను ప్రతి ఒక్క దర్శకుడు, నిర్మాత తమ సినిమాల్లో బుక్ చేసుకోవడానికి క్యూ కట్టే రోజు వస్తుందని గొప్పగా చెప్పింది. ఇంతకీ నువ్వు పెళ్ళి చేసుకుంటే ఎలాంటి వ్యక్తిని చేసుకుంటావు అంటే, సినిమా ఇండస్ట్రీలో ఉన్న వాళ్ళెవ్వర్నీ నమ్మకూడదు. ఎవరైనా నాతో జీవితాంతం కలిసి ఉండే వ్యక్తి కావాలి. అతను పెద్ద అందగాడు కాకపోయినా పర్వాలేదు. కానీ మంచివాడై ఉండాలని చెప్పింది.

## వెరైటీ ఉంటేనే...!

రంగీలా గర్ల్ ఊర్మిళకు సెక్సీ హీరోయిన్ ఇమేజ్ నుంచి బయటపడి వెరైటీ రోల్స్ చెయ్యాలని ఉందట. ఆమెకు సెక్సీ హీరోయిన్ ఇమేజ్ వల్ల కెరీర్ నాశనం అయిందని అంటోంది. ఇకపై వెరైటీ రోల్స్ అయితేనే చేస్తాను లేకపోతే లేదు అని ఖచ్చితంగా చెబుతోంది. ప్రస్తుతం ఊర్మిళ యాక్ట్ చేసి 'భూత్', 'తెహజీబ్', 'పింజర్', 'ఏక్ హసీనా థీ' చిత్రాలు రిలీజ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇందులో తన క్యారెక్టర్ ఒక్కొక్కటి ఒక్కో రకంగా ఉందని చెబుతోంది ఊర్మిళ. కామెడీ టచ్ ఉన్న రోల్ కూడా చెయ్యాలని ఉందట ఊర్మిళకు.



పిల్లల ఆనందపు తుళ్ళింతలు, ఆటలు పాటలు. ఆ పవిత్ర నదీతీరంలో, పచ్చని చెట్ల మధ్య తెల్లని గుడి లాంటి భవంతి. ఆ భవంతి ఆవరణలో పిల్లలంతా అంతులేని ఆనందంతో విహంగాలై విహరిస్తున్నారు. అందరి కళ్ళల్లోనూ తృప్తి వుంది. జీవితం పట్ల ఆశ వుంది. వాళ్ళంతా 'అనాథలు' అంటే ఎవ్వరూ నమ్మరేమో! వాళ్ళందరికీ, అమ్మా, నాన్న ఒక్కరే. ఆ ఒక్కరి పేరు, వాళ్ళంతా ముద్దుగా పిలిచే పేరు 'రంజూ భయ్యా...'

నెల్లూరు, జొన్నవాడలను కలిపే వంతెనమీద తిరిగే వాహనాల్ని చూస్తూ చిత్తరంజన్, ఆనందిని తీరం వెంబడి ఇసుక బీటల మీద కూర్చుని వున్నారు.

'థ్యాంక్యూ ఆనందిని... ఇంత శ్రమ తీసుకుని వచ్చినందుకు...' చిత్తరంజన్ చెప్పాడు.

"నో... నో... అలాంటిదేం లేదు. నేను మిమ్మల్ని ఎప్పటికైనా కలిసేదాన్ని. నిజం చెప్పాలంటే నేను మీ అభిమానిని. కానీ, మిమ్మల్ని, ఈ విధంగా ఇక్కడ కలుస్తానని ఊహించలేదు..." అంది ఆనందిని.

"నాకు మీ గురించి తెలుసుకోవాలని వుంది. ఇండస్ట్రీలో, హిట్స్ ఫ్లాప్‌లు సహజమే కదా. మరి ఒక సినిమా ఫ్లాప్ కాగానే, మీరెందుకు తెరమరుగయ్యారు?" ఆనందిని అడిగింది.

చిత్తరంజన్ చెప్పటం ప్రారంభించాడు.

"నా ఎనిమిదేళ్ళప్పుడు, మూడు రోజుల నుండి అన్నం తినకపోవడంతో రోడ్డుమీద నడుస్తూ నడుస్తూ ఎదురుగా వస్తున్న కారుకి అడ్డంగా పడిపోయాను. ఆ కారులో వున్న వ్యక్తే నన్ను హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి చికిత్స చేయించాడు. నా పరిస్థితి తెలుసుకుని, తన దగ్గరే వుంచుకుని, బాగా చూసుకుంటూ, చిన్నచిన్న పనులు నా చేత చేయించేవాడు.

ఆ మహానుభావుడే... ద గ్రేట్ ఫిల్మ్ డైరెక్టర్ నందగోపాల్."

ఆనందినికి వింటుంటే ఎంతో ఎగ్జయిటింగ్‌గా వుంది.

"నందగోపాల్‌గారి వల్ల, నాకు దర్శకత్వపు మెలకువలన్నీ వచ్చేశాయి. ఆయన ఆశీర్వాదంతోనే, నేను మొట్టమొదటి డైరెక్ట్ చేసిన చిత్రం 'పుష్పం'. ప్రేమకథా చిత్రం సూపర్ హిట్టయ్యింది. ఇక అక్కడ్నుంచి నేను వెనక్కి తిరిగి చూసుకోలేదు. ప్రతి సినిమాకి, అందమైన అమ్మాయిల్ని హీరోయిన్లుగా పరిచయం చేస్తుండేవాడిని. అగ్రనటులే నా చుట్టూ తిరిగేవాళ్ళు. కోట్లు వచ్చిపడ్డాయి. డబ్బు, కీర్తి రెండూ వచ్చేశాయి. అప్పుడు నాలో ఒక కోరిక కలిగింది. ఒక మంచి చిత్రం తీయాలి, వాస్తవానికి అద్దం పట్టాలి అని. నేను అనుకున్నట్లుగానే ఎంతో కష్టపడి 'నేను వెళ్ళిపోతున్నాను' అనే సినిమా తీశాను. ఆ సినిమాకి ఎన్నో అవార్డులు వచ్చాయి. సినిమా విమర్శకులంతా, ప్రశంసించిన వాళ్ళే. కానీ, ఆ సినిమాని జనం ఆదరించలేదు".

"ఆనందిని... అనాథగా ఎన్నో కష్టాలు అనుభవించిననేను, వాటన్నింటినీ ఆ సినిమాలో చూపాను. నిజంగా, అది మంచి చిత్రమే. కానీ, ఆ సినిమా వైఫల్యం నాకు కళ్ళముందు మార్గాన్ని చూపించింది.

"అసలేం జరిగింది?" ఆనందిని అడిగింది.

"నేనొక్కడ్నే కష్టాలు అనుభవించాను. వాటిని అందరికీ చూపాలి అన్న సెల్ఫ్ సింపతీ, నన్ను ఆ సినిమాకి ఉరిగొల్పింది. కష్టాలు ప్రతి ఒక్కరికీ ఉంటాయి. అందుకే కష్టాలు, దృశ్యాలుగా మలచాల్సిన అవసరం లేదు అని తెలిసింది. ఆనందాల్ను, తీపి ప్రేమలు అందరి జీవితాలలో వుండవు. అందుకే ఈ కథలు ఎప్పుడూ విజయవంతమవుతాయని కూడా అర్థమైంది." చెప్పడం ఆపాడు చిత్తరంజన్.

"మరి సినిమా ఇండస్ట్రీ నుంచి ఎందుకు దూరంగా వచ్చేశారు? అనాథ శరణాలయం కట్టి దాన్ని చూసుకుంటూ ఇక్కడే ఎందుకున్నారు? ఆర్థిక సహాయం చేస్తే అనాథ శరణాలయాలు ఎవరైనా కడతారు గదా! మీరు ఇండస్ట్రీలోనే వుండి మరికొన్ని సినిమాలు తీయొచ్చు గదా!"

సినిమాల వల్ల డబ్బు, కీర్తి రెండూ వచ్చాయి. ఈ లోకంలో వున్న కొద్దిమంది అనాథలకైనా, నేను తోడుగా వుండాలన్నది నా ఆశ. అందుకే ఈ అనాథ శరణాలయం. నువ్వడిగినట్టు, నేను ఇంకా సినిమాలు తీయొచ్చు. కానీ అవన్నీ రంగుల కలలే. అమాయకంగా వుండే యువతీ, యువకుల హృదయాలను కల్లోలితం చేసేవే గదా ఈ ప్రేమ సినిమాలు. వయొలెన్స్ స్టోరీలు. చాలు, నా నిర్ణయం తప్పో ఒప్పో... బట్, మరో పది సినిమాలు తీయడంకంటే, పదిమంది అనాథల్ని నా గుండెలకి హత్తుకోవటంలోనే సంతోషం వుంది నాకు.

నేనిప్పుడు చాలా ప్రశాంతంగా, ఆనందంగా వున్నాను. నా మొదటి చిత్రం హిట్టయిందని తెలిసినప్పటి కంటే....

అంతలోనే, పిల్లలంతా పరుగు పరుగున వచ్చి 'రంజూభయ్యా' అంటూ చుట్టేశారు. వాళ్లతో పాటే చిత్తరంజన్ కూడా వెళ్ళసాగాడు.

పిల్లలు ఏదో చెపుతున్నారు. చిత్తరంజన్ నవ్వుతూ సమాధానమిస్తున్నాడు.

ఆనందిని చూస్తూ వుంది. ఆమె కాళ్ళు కూడా చిత్తరంజన్‌వైపే వెళ్తున్నాయి.

దేవుడు మాంచి డైరెక్టర్. కాలం కెమెరాతో ఈ సీన్‌ని షూట్ చేస్తున్నాడు. గాలి సంగీతాన్ని అందిస్తుంది. సూర్యుడు లైటింగ్ చూస్కుంటున్నాడు

కాలం కెమెరా మాత్రం తిరుగుతూనే ఉంది, దేవుడనే డైరెక్టర్ ఎప్పుడు 'కట్' చెపుతాడా అని.

